ప్రేమించిన వాళ్ళు
పారిపోయి
పెళ్ళి చేసుకోవాలా?
ఎదిరించి
కలిసి బ్రతకాలా?

# కప్పగంతుల మల్లిఖార్జునరావు కథ

## మరో ప్రేమకథ

"మనల్నెవరైనా చూస్తారేమో శాంతీ" స్టేషను దగ్గర రిక్షా దిగుతూ బెరుకుబెరుకుగా అన్నాడు కోటేశ్వరరావు.

"ఛ..ఛ.. నువ్వు భయపడుతున్నావా! భయంలేదు గియంలేదు" శాంత అతడి చేతిని పట్టుకుని స్టేషన్‌లోకి లాక్కుపోతూ అంది.

హనుమంతుడిలా తన శక్తి తను తెల్సుకోలేని మనిషి కోటేశ్వరరావు.

తన శక్తిని అతనికెవరైనా గుర్తుచేయాలి. అప్పుడతను చేయలేనిదేమీ వుండదు. అంతటి శక్తిమంతుడు తను.

ఆ శక్తిని చూచే శాంతి చిన్నప్పటినుంచి అతనంటే ఆసక్తిని పెంచుకొన్నది. లేకపోతే శాంతను కన్నెత్తి చూసే అర్హత వుందా అతనికి.

ఆ గ్రామంలోకెల్లా మోతుబరి రైతు కుటుంబంలో పుట్టింది శాంత. కోటేశ్వరరావుది మట్టిపిసుక్కునే వంశం.

శాంత అక్షరాభ్యాసాన్ని చాలా అట్టహాసంగా జరిపించాడు ఆమె తండ్రి సుందరయ్య. స్కూలు పిల్లలందరికీ పప్పుబెల్లాలతోపాటు చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌లు పంచిపెట్టాడు. పంతుళ్ళను ఘనంగా సత్కరించా డు. ఊరి పేదలకు అన్నదానం చేసాడు.

సుందరయ్య కుటుంబానికి అన్నీ వున్నాయి. విద్య మాత్రం ఎవరికీ అబ్బలేదు. శాంతను చదువుల సరస్వతిని చేయాలని ఆయన ఆరాటం.

అక్షరాభ్యాసం రోజునే కోటేశును మొదటిసారి చూసింది శాంత.

అందంగా, ధృడంగావున్న కోటేశు



కుర్రాళ్ళందరిలోకి విలక్షణగా కన్పించి ఆకర్షించాడామెకు.

అతడామె క్లాసే కావడంతో స్నేహం చేసింది.

కోతికొమ్మచ్చి, బిళ్ళంకోడు, గోలీలాట, ఉప్పాట, చెడుగుడు ... కోటేశుదే గెలుపు. వలాకీగా ప్రత్యేకంగా కన్పించేవాడు.

"మన కులంవాళ్ళో, స్థాయివాళ్ళో

ఇంతమంది పిల్లలుంటే ఆ కోటేశుగాడితో స్నేహం ఏమిటేనేను? ఒక్క స్కూలులో ఒక్క క్లాసులో చదువుతున్నంత మాత్రాన స్నేహితులౌతారా? అందులోను వాడు మగవెధవ. మట్టివెధవ. ఆడపిల్లల్తో ఆడుకో!

పెద్దల మాట అంత చెవికెక్కితేనా?

ఎలిమెంటరీ స్కూల్లో చదువు అయిపోయింది.

ఆ వూరికి కూతురి చదువుకోసం హైస్కూలును తెప్పించాడు సుందరయ్య. దాంతో శాంత, కోటేశుల స్నేహం కూడా కొనసాగింది.

కోటేశు ఆడే ఆటలు మారేయి.

వాలీబాల్, బేడ్మింటన్, బాస్కెట్‌బాల్, కబాడీ... కుస్తీలు, పరుగులు.. స్కూలు మొత్తానికి ఛాంపియన్ అతను.

అతను ఏ ఆట ఆడినా శాంత హాజరు కావల్సిందే.

శాంత తల్లి వారి స్నేహం ముదురుతోందని గ్రహించింది.

"వయస్సు పెరుగుతున్నదమ్మా నీకు.. ఇంకా ఆ మట్టివెధవతో స్నేహం ఏమిటి నీకు? నువ్వు ఆడపిల్లవని మర్చిపోతే ఏలా? తిరుగుళ్ళు తగ్గించు. మీ నాన్నగారికి తెలిస్తే బాగుండదు. రేపు లోకం కోడై కూస్తుంది!" తల్లి ఎన్నోసార్లు మందలిస్తూనే వుంది.

"లోకం కోడే కాదమ్మా...కాకి, గద్ద, పులి. నాకేం భయం?" మనసులో అనుకున్నది శాంత. తల్లి మాట లక్ష్యపెట్టలేదు.

అలా వుండగా ఆ వూరి స్కూలులో వాలీబాల్ ఆడటానికి పొరుగూరు స్కూలునుంచి ఒక 'టీమ్' వచ్చింది. మొత్తం మూడు మేచిలు. మూడురోజులు ఆడతారు. గెలిచిన వారికి కప్పు ఇస్తారు.

మొదటి మాచ్‌కి శాంత వెళ్ళింది. కోటేశు విజృంభించి ఆడేడు. వాళ్ళ స్కూలు టీము సునాయాసంగా గెలిచింది.

ఆ రాత్రి శాంతకు జ్వరం వచ్చింది. మర్నాడు లంఖణం. ఆ రోజు మాచ్‌కి వెళ్ళలేకపోయింది.

ఆట ఆరంభం కాబోయేముందు ఆమెకోసంచూసాడు కోటేశు. ఆమెకు జ్వరం వచ్చిందన్న కబురు తెల్సింది.

అతను చాలా చప్పగా ఆడాడారోజు. వాళ్ళ టీమ్ వోడిపోయింది. అంతే అతని చుట్టూ చేరారు. ప్రశ్నలమీద ప్రశ్నలు వేసి మెల్లగా మనసు కనిపెట్టారు. మర్నాడుశాంతకు పత్యం పెట్టారు.

"నిన్న నాకు జ్వరం వచ్చింది. నువ్వు వోడిపోయావుట. ఇవాళ నాకు తగ్గిపోయింది. నీ ఆట చూద్దామని వచ్చాను. నువ్వు గెలవాలి. ఏం"

కోటేశు ఆ రోజు అద్భుతంగా ఆడాడు-గెలిచాడు.

"కోటేశు నేనంటే నీకంత ఇష్టమా?"

"ఇష్టం లేకపోతే మీవాళ్ళ కళ్ళు కప్పి నువ్వు మాత్రం వస్తావా?"

ఊరంతా ఆ విషయాన్ని చెప్పుకున్నారు.

సుందరయ్యకు తెలిసింది. కానీ కూతుర్ని కోపగించుకోలేదు. భార్యమీద ఎగిరాడు.

ఆడపిల్లను అదుపులో పెట్టడం తల్లి

బాధ్యత కదూ? మన స్థాయి ఏమిటి? ఆ కోటేశు స్థాయి ఏమిటి? వాడితో స్నేహం ఏమిటి? నాకిలాంటి విషయాలు నచ్చవు. శాంతకు చెప్పు. తొండ ముదిరి ఊసరవెల్లి అయిందన్నట్లు .. ఏదో కాకముందే కళ్ళు తెరువు."

"మా కూతుర్ని అదుపులో పెట్టడం నాకు చాతకాదు. ఎలాగూ మీదాకా వచ్చిందికదా మీరే చెప్పుకోండి మా కూతురికి" అంటూ తను చేసిన ప్రయత్నాలన్నింటిని చెప్పింది.

"ఓహో అయితే చాలా దూరం వెళ్ళిందన్నమాట వ్యవహారం?"

అయినా ఆయన కూతుర్ని మందలించలేకపోయాడు.

కోటేశ్వరరావు తల్లిదండ్రులని వారి కుల పెద్దలనుపిల్చి మందలించాడు.

"వాడిని అదుపులో పెట్టండి. లేకపోతే మన మధ్య గొడవలొస్తాయి. పెద్దవాళ్ళతో వ్యవహారం అని తెల్సుకోండి.

సుందరయ్య ఆంతర్యంవారు తెల్సుకున్నారు. కోటేశును మందలించారు. కట్టడులు విధించారు.

ఇటు శాంతపైన ఆంక్షలు కూడా ఎక్కువయ్యాయి.

అదలా వుండగా ఇద్దరికీ పదోక్లాసు పరీక్షలొచ్చాయి.

ఇద్దరూ చదువులో తెలివితేటలు కలవారే. పదోక్లాసు పాసయ్యాక ఏం చేయాలి?

"ఊరికే వసతినిచ్చి అన్నంపెట్టి చదువు చెప్తారటగా? అలాంటి కాలేజీలో చేరుదామనుకుంటున్నాను నేను"

"మా నాన్న నన్ను ఖరీదైన కాలేజీకి పంపాలనుకుంటున్నాడు."

ఇద్దరూ వచ్చి ఆలోచించారు.

"నీతో స్నేహాన్ని వదులుకోలేను శాంత. నువ్వు లేకపోతే నేనేం చెయ్యలేను."



## పెన్సిల్

"బాబూ..పెన్సిల్ పావలా బాబు..తీసుకోండి బాబు.. ఒక్క పెన్సిల్ తీసుకోండి బాబు" అని ఎంతో దీనంగా పెన్సిళ్ల అమ్ముతున్న కుర్నాడ్ని మాపి జాలిపడి పావలాయిచ్చాడు భుజంగం. వాడు పెన్సిలు యివ్వబోతే

"పెన్సిల్ వద్దులే వూరికే యిస్తున్నాను వుంచుకో" అన్నాడు భుజంగం.

వారం తర్వాత అటుగా వస్తున్న భుజంగాన్ని మాసిన ఆ కుర్రాడు పరిగెట్టుకుంటూ వచ్చి

"బాబూ పెన్సిల్ అయిదు రూపాయలు బాబూ.. తీసుకోండి బాబు.." అని దీనంగా అరవడం మొదలెట్టాడు.

కె.వెంకటరామ అక్కయ్య
(కంకిపాడు)

శాంత నవ్వింది.

'స్నేహం అంటే మన స్నేహాన్ని ఏమంటారో తెల్సా కోటేశు? మనది మామూలు స్నేహంకాదు.

''ఏమంటారు?''

ఆమెకు తను తండ్రితో బస్తీకి వెళ్ళి చూచిన హిందీ, తెలుగు ప్రేమ సినిమాలు మదిలో మెదిలాయి.

''ఆడపిల్లను నేను చెప్పాలా? నీకు తెలియదూ? మనం ప్రేమించుకున్నాం అవునా?''

''అవును నేను నిన్ను ప్రేమిస్తున్నాను''.

''నేను కూడా ప్రేమిస్తున్నాను.''

ఆ తర్వాత ఏం చేయాలో ఎవరికీ తోచలేదు. కాస్సేపు మౌనంగా వుండిపోయారు. శాంతి గడ్డిపరకలను మునిపంటితో కొరకసాగింది. కోటేశు చుట్టూ వున్న పిచ్చిమొక్కలను పీకి వేయసాగాడు. రాయి మీద రాయిని పెట్టి కొట్టసాగాడు.

ప్రేమలను కాదనడమే పెద్దవాళ్ళపనిలా కన్పిస్తుంది. మన ప్రేమను విఫలం చేయడానికి మనల్ని విడదీస్తారు పెద్దవాళ్ళు. మానాన్న ఖరీదైన కాలేజీలో చేరుస్తాననడంలో ఆంతర్యం అదే. నువ్వెలాగు ఆ కాలేజీలో చేరలేవుగా. అంచేత నేను నువ్వుచేరిన కాలేజీలోనే చేరుతానంటాను. మా నాన్న దానికి అంగీకరించకపోతే...

అంగీకరించకపోతే..

''మనిద్దరం కల్సి పారిపోదాం. నీ దగ్గర శక్తివుంది. నేను ధనం తీసుకొస్తాను. ఇద్దరం హాయిగా ఎక్కడో బతికేయవచ్చు'' శాంత అన్నది.

''అదేమంచిది, ఇక్కడే వుండి ప్రతిఘటిస్తే మనకోసం పెద్దలు తలలు పగలుకొట్టుకుని చస్తారు. మనల్ని చంపుతారు''.

సుందరయ్య కూతురు కోరికను అంగీకరంచలేదు.

''అది చాలా మంచి కాలేజీ అమ్మా. మామూలు వాళ్ళు చదివే కాలేజీలో చదివే ఖర్మ నీకేం పట్టింది. ఇక్కడుంటే వొక్కటే స్కూలు కనుక తప్పలేదు. బోలెడంత డొనేషన్ కడ్తేకాని నీకు కాలేజీలో సీటు రాలేదు తెల్సా?''

పెద్దలతోలాభం లేదని తేలిపోయింది. పారిపోవటానికి ప్రణాళికను వేసారు. ప్లాన్ శాంతది. అమలుపర్చే బాధ్యత కోటేశుది.

"మరి మన చదువు?"

"ఇకనుంచి నువ్వు నాకు పాఠాలు చెప్తావు. నేను నీకు పాఠాలు చెప్తాను. మనిద్దరం కల్సి పెద్దలకు గుణపాఠాలు చెప్దాం. యువతీ యువకులకు ప్రేమపాఠాలు నేర్పుదాం."

శాంత నవ్వుతూ అంది.

కోటేశు పొంగిపోయాడు.

హనుమంతుడే అయ్యాడు.

* * *

విచారిస్తే రెండు రైళ్ళు రాబోతున్నట్లు తెలిసింది. ఒకటి ఢిల్లీకి, రెండోది మద్రాసుకి.

ఢిల్లీకి వెళ్లాలా? మద్రాసుకు వెళ్ళాలా?

మద్రాసులో అక్కడ మనవాళ్ళు చాలామంది వున్నారు. చూస్తారు.

ఢిల్లీలో అయితే మనకసలేం తెలీదు? ఎక్కడో? ఏమిటో?" ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చేసారు.

రెండు టిక్కెట్లు కొనేటట్లు ఏ బండి ముందు బయలుదేరితే దానిలో ఎక్కేటట్లు.

ప్లాట్‌ఫామ్ పైకివెళ్ళారు. జనం కిటకిటలాడుతున్నారు.

మైకులో ప్రకటనలు విన్పడుతున్నాయి. కానీ జనం గోలలో కల్సిపోతున్నాయి.

"మనకోసం ఈసారి మనవాళ్ళు గాలింపు ప్రారంభించి ఉంటారేమో? రైలొచ్చిందాకా ఎవరికీ కన్పించకుండా ఆ మెట్లకింద నిల్చున్దాం."

ఒకరి చేతులు ఒకరు పట్టుకొని వెళ్ళి మెట్లకింద నిల్చున్నారు.

"వెధవ రైలు ఎంతకీ రాదేం?" శాంత విసుక్కుంది.

అలా అనుకొంటుండగా రెండు ప్లాట్‌ఫాంలపైకి అటూఇటూ రెండురైళ్ళు వచ్చాయి.

ఎక్కే జనం దిగే జనం.

ఎటు వెళ్ళాలి? ఏది ఎక్కాలి?

ఈ రెండు రైళ్ళలో ఏది ముందు బయలుదేరుతుంది?

'ఢిల్లీ వెళ్లేది ఇదే."అంటూ అతడెవరో రైలును చేతితో కూడా చూపించి వెళ్ళిపోయాడు.

ఎవరికీ కన్పించకుండా వాళ్ళిద్దరూ దొంగల్లా కాస్త ఖాళీగాకన్పించిన పెట్టెలో ఎక్కారు. శాంత కూర్చోటానికి కాస్త జాగా కూడా దొరికింది.

"ఇది ఆడవాళ్ళపెట్టె అబ్బాయి. గార్డు దించకముందే దిగి మరో పెట్టె ఎక్కు"ఎవరో ఒకామె అంది.

కోటేశు శాంతవేపు గాబరాగా చూసాడు.

"పక్క స్టేషన్‌లో మరో పెట్టెలోకివెళ్తామండి. అంతవరకూ అక్కడెక్కడైనా నిల్చుంటాడు."

"ఆ అబ్బాయి మీ అన్నయ్యా?"

చకితురాలయింది శాంత.

అన్నయ్య! అన్నయ్య "



## ఖర్చులేని ఆదా

క్యాండిల్‌ను వెలిగించగానే మైనం కారిపోతూ ... త్వరగా కాలిపోతోందని బాధపడుతున్నారా? ఇకమీదట క్యాండిల్‌ను వెలిగించే ముందు ఫ్రిజ్‌లోగానీ చల్లటి నీటిలో గానీ నాలుగైదు గంటలు ఉంచి వెలిగించండి! అలాటి క్యాండిల్స్ ఎక్కువ సేపు మైనం కారకుండా ప్రకాశవంతంగావెలబడి కాల్తాయి. ప్రయత్నించి చూడండి!

పట్టుబట్టలు ఉతికిన తర్వాత అరబకెట్ నీళ్ళలో ఓ స్పూన్ నిమ్మకాయరసంవేసి జాడించండి. బట్టలు తళతళ మెరుస్తాయి.

—జూపిటర్

కోటేశు తన అన్నలాగా కన్పిస్తున్నాడా.

"బండికదిలేక ఇక్కడ వచ్చి కూర్చోమను. చిన్నకుర్రాడేగా?"

చిన్నకుర్రవాడా కోటేశు?

తన కళ్ళకు పెద్ద హీరోలా కన్పిస్తాడేం?

ఇంతలో అవతలి ప్లాట్‌ఫామ్‌పై నున్న బండి కదిలిపోవటం గమనించేదు కోటేశు.

"శాంత ఆ బండి కదిలిపోతోంది."

"అయ్యో ఇప్పుడెలా? అతడెవరో ఈ బండి ముందు కదులుతుందని చెప్పాడే! మోసం... "

ఇంతలో ఆ బండి వెళ్ళిపోయింది.

'ఇంతకీ మీరు ఎక్కడికి వెళ్ళాలి?' ఎవరో అడిగారు.

'ఢిల్లీ..'

"ఆ వెళ్ళిపోయిన బండి ఢిల్లీకి వెళ్ళేదే కదా? ఇది మద్రాసుపోయే బండి."

ఇద్దరూ ఒకరి మొహం వొకరుచూసుకున్నారు.

"ఈ బండిదిగి మళ్ళీ వచ్చే ఢిల్లీ బండి ఎక్కండి"

"అక్కర్లేదు. మేం మద్రాసుకేపోతాం. శాంత చిరాగ్గా అంది.

ఢిల్లీ టిక్కెట్టుతో మద్రాసు ఎలా పోతారు?"

"మాదగ్గర మద్రాసు టిక్కెట్టుంది."

"అయితే ఢిల్లీ వెళ్తామని చెప్పారుకదా?"

"అది నిజమేనండీ? మా దగ్గర ఢిల్లీ టిక్కెటు కూడా వుంది."

పెట్టెలో మిగతా ఆడంగులు బిత్తరపోయారు.

"ఢిల్లీకి, మద్రాసుకి వొకేసారి వెళ్తామనుకుని టిక్కెట్లు కొనేవాళ్ళెవరైనా వుంటారా? వీళ్ళిద్దరూ పిచ్చివాళ్ళా? లేక..."

శాంతవాచి చూచుకుంది. ఆమెకు కంగారు... భయం.. దడ..

"ఈ బండి ఇంకా కదలదేం?" అంటూ సీటులోనుంచి అసహనంగా లేచింది. కిటికీలో నుంచి చూచి ఉలిక్కిపడింది.

గార్డు! ఈ పెట్టెవైపే వస్తున్నాడు.

'కోటేశు నువ్వులెట్రిన్ దగ్గర దాక్కో'

ఇంతలో ఎవరో ఒకామె బండి బయలుదేరకపోవటానికి కారణాన్నడిగింది ప్లాట్‌ఫాం పైన పోతున్న ఎవరినో.

"ఎవరో ఒకమ్మాయిని ప్రియుడు మోసం చేసాడుట. ఈ రైలు స్టేషన్‌లోకి రాబోయేముందు. రైలుకిందపడి చచ్చిపోయిందా అమ్మాయి. రైల్వేవాళ్ళకు ఏవో గొడవలుంటాయిగా అవన్నీ పూర్తికాందే రైలు బయలుదేరుతుందా?"

ఫెళ్ళున చెంపదెబ్బ కొట్టినట్లయింది శాంతకు. కోటేశువేపు చూచింది. ఇతడు తనను మోసంచేయడు కదా? ఎంతైనా మగాడు.

ఇప్పుడేం చేద్దాం? అన్నట్లున్నాయి అతని చూపులు.

ఇంతలో అతని దృష్టి ప్లాట్‌ఫామ్ పైనపడింది.

"శాంత అటు చూడు కొంప మునిగింది."

శాంత అటుచూసింది.

తన తండ్రి, అన్నలు, ఇంకా ఊళ్ళోవాళ్ళు...

ప్రవతం చెడింది. తను ప్రియుడితో

పారిపోయిన దాణకిందే లెక్క. ఫలమన్నా దక్కదా? ఆఖరికి వీళ్ళకు చిక్కి ఇంటికి తిరిగి వెళ్ళవల్సిందేనా?

'శాంత! ఇప్పుడు ఏం చేద్దాం'

అసలే ఆమెకు ఆందోళనగా వుంది. పైగా కోటేశు తనని మోసం చేస్తాడేమోనన్న అనుమానం. మనసులో పడింది. ఈ రెంటికి తోడు ఇప్పుడు కోటేశు అలా అర్భకుడిలా అనగానే ఆమెకు ఎక్కడలేని చిరాకు వచ్చింది.

అసలు తను పొరపాటు చెయ్యడంలేదు కదా.

"ఎద్దంత మగాడివి. ఆడపిల్లను అలా అడగడానికి సిగ్గు లేదూ? నోట్లో వేలు పెడితే కొరకలేని అర్భకుడివేం? ప్రేమించగానే సరిపోయిందా? పరీక్షలకు నిలిచే ధయిర్యం వుండద్దూ?" ఆమె చిత్కారంగా అంది.

కోటేశు తల తిరిగిపోయింది ఒక్కసారిగా.

అవును. తను మగవాడు. శారీరకంగా శాంతకన్నా బలవంతుడు.

రక్షించాల్సిన బాధ్యతవున్న తనే రక్షణ కోరితే ఎలా?


అతనొక్కసారిగా తన శక్తిని తెలుసుకున్నాడు. అటూ ఇటూ చూసాడు. 'ఈ పెట్టెలో వుంటే ప్రమాదం. నాతో రా శాంతా" ప్లాట్‌ఫామ్‌కు అవతల వైపుకువున్న కంపార్టుమెంటు తలుపుతెరుస్తూ అన్నాడు కోటేశు.

* * *

" బండి అంతా గాలించాం. ఎక్కడా కన్పించలేదు నాన్నగారూ..... వాళ్ళు." సుందరయ్య కొడుకు అన్నాడు తండ్రితో.

వాళ్ళతోపాటు దాదాపు ఊరు ఊరంతా వచ్చింది. కొందరు బస్టాండులకు వెళ్ళారు.

కొందరు రైల్వేస్టేషనుకు వచ్చారు. కొందరు హోటళ్ళు గాలిస్తున్నారు. స్టేషను కొచ్చిన వాళ్ళు తలావొక పెట్టె గాలించా రు.



"ఆడవాళ్ళ పెట్టె వెతికారా?"

"ఆ. నేను స్వయంగా చూచాను" కొడుకే అన్నాడు.

"ఢిల్లీ వెళ్ళే బండి కూడా దీనితోపాటే వచ్చిందన్నారుగా? దానిలో ఎక్కివెళ్ళేరేమో?"

అంతా తలా ఒక ఆలోచనలోపడ్డారు.

"బండి కాస్సేపు ఉంటుందట. కదిలేలోగా మళ్ళీ ఒకసారి ప్రతి కంపార్టుమెంటును వెతకండి."

అలాగే అని వాళ్ళంతా వెళ్ళబోతుండగా సుందరయ్యకేదో ఆలోచన స్ఫురించింది.

ఫస్టుక్లాసు పెట్టెలు, ఎయిర్ కండిషన్డ్ పెట్టెలుకూడా చూచారా?

అంతా గతుక్కుమన్నారు. నాలికలు కొరుక్కున్నారు.

"నలుగురు నా దగ్గర వుండి మిగతా వాళ్లంతా వెళ్ళివెతకండి. మేము ఫస్టుక్లాసు పెట్టెలను చూస్తాం."

బండి మరికొద్దిసేపట్లో బయలుదేరబోతున్నట్లు సరిగ్గా అప్పుడుమైకులో ప్రకటన వచ్చింది. అంతా పరుగులు తీసారు.

* * *

"బండి బయలుదేరబోతున్నదట. ప్రకటన విన్నావా?" కోటేశు అన్నాడు రహస్యంగా శాంతతో.

ఎంత ఆనందం? ఏమి తెగువ? సాహసం?

ఇతడు తనకి తెల్సిన కోటేశానా?

ఆ బెరుకు, బిడియం, భయం ఎక్కడికి వెళ్ళాయి?

ఇంత చొరవ ఎక్కడిమంచి వచ్చింది.

ఆడవాళ్ల పెట్టెమంచి తనను రెండుచేతుల్తో పట్టుకుని దింపేదు.

తననుదాదాపు ఎత్తుకున్నట్టే పట్టుకుని రైలు... రాళ్ళమీద నడిపించాడు.

అన్ని పెట్టెలు కిక్కిరిసి వున్నాయి. కొన్ని పెట్టెలవద్ద కమ్మిలు పట్టుకుని జనం వేలాడుతున్నారు. కొన్నిపెట్టెల తలుపులు మూసి వున్నాయి. ఎక్కడా ఎక్కేదానికే వీలులేదు.

"తొందరేంలేదు. బండి కదిలేకయినా ఎక్కడో అక్కడ ఎక్కిస్తాను. పెట్టిలోకన్నా ఇటు ఉండటమే మనకు సేఫ్టీ."

సరిగ్గా ఆ సమయంలో ఎవరో పెట్టె తలుపు తెర్చుకుని ఇటువైపు దిగాడు.

తీరా చూస్తే అది ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంటు.

"ఏం మనం పస్టుక్లాసు మనుష్యులం కామా? రెండు రైళ్ళకి ఒకేసారి టిక్కెట్లు కొన్నవాళ్ళం. మనకి ఫస్టుక్లాసు ఓ లెక్కా?, ఎక్కు."

అతను ఆమెను ఎక్కించి తను ఎక్కాడు. తలుపు బిగించాడు.

కానీ ఆ పెట్టెంతా ఖాళీగా వుంది. 'వాళ్ళు వస్తే

"రారు. ఎందుకంటే మనం ఫస్టుక్లాసు' ఎక్కుతామని వారుకూడా వూహించరు. పైగా నేను వేయికళ్ళతో కనిపెట్టానా? వస్తుంటే అప్పుడు తప్పించుకోవడానికి మార్గం దొరకదా? పైగా అటు చూడు. ఏ

గదికా గదిలా వుంది? తలుపు బిగించుకుని కూర్చున్నట్లుంది."

అతను ధయిర్యంగా వెళ్లి వో కూపే తలుపు తెరిచాడు.

అదృష్టవశాత్తు లోపల ఇద్దరు ఆడవాళ్ళు మాత్రమే వున్నారు.

"కమిన్ శాంతా. ఇవే మన సీట్లు."

ఎంత ధయిర్యం? ఎంత సహజంగా నటిస్తున్నాడు.

శాంత లోపలికి వెళ్లి కూర్చుంది. కోటేశు కూపే తలుపులు మూసాడు.

"శాంత బాగా అలిసిపోయావు కదా. పై బెర్త్ మీద నడుం వాలుస్తావా?"

పై బెర్తుమీద పడుకుంటే ప్లాట్‌ఫాంపైనున్న కళ్ళలో పడదు తను.

ఆమె పైకెక్కి పడుకుంది. కోటేశు వేయికళ్ళతో చుట్టూ జాగ్రత్తగా చూస్తున్నాడు. మిగతా ఇద్దరూ ప్రయాణికులు కబుర్లను కొనసాగించారు.

"ఆ తర్వాత కథ ఏమయింది?" ఇద్దరిలో ఒకామె అడిగింది.

ఏమవుతుంది? ఇద్దరూ లేచివెళ్ళారు. మద్రాసు చేరారు. ఆ తర్వాత దగ్గరవున్న డబ్బు అయిపోయిందాకా ఇద్దరూ జల్సాగా కాలం గడిపారు. ఆ తర్వాత ఆమె నొదిలేసి అతని దోవన అతను చక్కా పోయాడు. ఆ అమ్మాయి కాస్సేపు ఏడిచింది. ఏంచేయాలో తోచలేదు. ఇంటికి వెళ్తే రానివ్వరు. రానిచ్చినా తను లేచిపోయి తిరిగి వచ్చిన దానికిందే లెక్కకదా? ఎంత అవమానం. అంతకన్నా ఇక్కడే వుండి ఎన్ని అవమానమైనా భరించడం మంచిదికదా. చచ్చినా ఇక్కడే చావవచ్చుగా?"

రెండో ఆమె చెప్పిన కథను ఉత్కంఠతో వినసాగింది శాంత.

తన గతి కూడా అంతే కాదుకదా!

కోటేశును తను నమ్మింది. కథలో ఆ అమ్మాయి కూడా అతడెవరినో నమ్మివుండకపోతే ఎలా లేచిపోయింది.

పురుషుడిని నమ్మడం స్త్రీకివున్న బలహీనత కాదు కదా?

కోరికన్నది స్త్రీ పురుషులిద్దరికీ సమానధర్మం. అయితే కోరిక తీరాక పురుషుడికి స్త్రీపట్ల వ్యామోహం



**చందా**

గుడి కట్టించడానికి చందాలు అడిగితే ఊళ్ళో ఎవరూ ఇవ్వలేదు చంద్రస్వామికి. దాంతో ఒక రోజు... ఒక వేశ్యను తీసుకొచ్చి...

"ఈ వేశ్యతో ఈ వూళ్ళో ఎవరెవరికి సంబంధం ఉందో నాకుతెలుసు వాళ్ళంతా ఈ రోజు చందాగా హుండీలో డబ్బులువెయ్యకపోతే రేపొద్దున్న వాళ్ళ పేర్లు బయట పెట్టేస్తాను" అని ప్రకటించాడు చంద్రస్వామి. మరుసటి రోజు హుండీ నోట్లతో నిండిపోయింది.

—కె.వెంకటరామ అక్కయ్య
(కంకిపాడు)

తగ్గుతుంది. స్త్రీకి పెరుగుతుంది. అదే తేడా? ఎక్కడో చదివిన వాక్యాలు గుర్తుకొచ్చాయి శాంతకు.

కోటేశు ఇప్పుడు అమాయకుడే. మంచివాడే. కానీ ముందుముందు ఎలా మారుతాడో? రిక్షా దిగినప్పటి కోటేశుకి ఇప్పటి కోటేశుకి ఎంత భేదముంది?

రేపు కోటేశు తనని మోసం చేయడన్న గ్యారంటీ ఏమిటి?

చేస్తే తనేంచేయగలదు? ఏ స్త్రీ మాత్రం ఏం చేయగలదు?

ఆ విషయంలో స్త్రీ అసహాయురాలు. సృష్టిలోనే అన్యాయం జరిగింది. అందుకే ఆమెకు వివాహం అన్న స మాజ రక్షణ ఏర్పరిచారు. పెళ్ళిచేసుకోకుండానే స్త్రీ పురుషుడిని ప్రేమించవచ్చు.

కానీ పెళ్ళి అనే రక్షణ కవచం లేకుండా స్త్రీ పురుషుడికి లొంగిపోకూడదు. ప్రేమ వ్యామోహంలో పడిపోకూడదు.

ఆమె ధయిర్యం తెచ్చుకుంది. అక్కడే వుండి జీవనపోరాటం సాగించాలని నిర్ణయించుకుంది. సేల్స్‌గరల్... ట్యూషన్... సినిమాల్లో ఎక్స్‌ట్రా వేషాలు... ఎటుపోయినా వొకటే కథ! ఒంటరి స్త్రీ, అవివాహిత స్త్రీ అందరికీ అనుమానాలు అందరికీ లోకువే. ఆమెను ఉద్ధరించడానికి పోటీలు... మాటలు కోటలు దాటుతాయి. కానీ చేతలు? ఒకసారి మోసపోయిన ఆమె తిరిగి మోసపోవడానికి సిద్ధంగాలేదు."

ఆమె చెప్పే కథ వింటూనేవుంది శాంత. మనసు ఆలోచిస్తూనేవుంది.

కథలో అమ్మాయిలా మోసపోకూడదు తను.

అలాగని కోటేశును ప్రేమించకుండా వుండలేదు.

అతడిని పెళ్ళిచేసుకోవాలి ముందు. కానీ ఎలా?

"చివరికామె తనను మోసం చేసిన అతడినుంచే న్యాయాన్ని పొందాలని నిర్ణయించుకుంది. వెతుక్కుంటూ వెళ్ళి అతడిని పట్టుకుంది. అతడి పెద్దలతో చెప్పింది. సత్యాన్ని సమాజం ముందు వుంచింది. గందరగోళం చేసింది. కోర్టుకు పోతానని బెదిరించింది. చివరికతను ఆమెను పెళ్ళి చేసుకున్నాడు."

అవును. ధయిర్యమంటే అది. ప్రేమించుకుని పారిపోవడం పిరికితనం. ప్రేమ పేరిట ప్రాణాలను కోల్పోవటం చాతకానితనం. ముందు వెనుకలు మానుకోకుండా ప్రేమించుకునే ధయిర్యం వున్నప్పుడు పెద్దల ఎదుట తమ ప్రేమను చెప్పి పరిణామాలను ఎదుర్కోవడానికి భయపడితే ఎలా? తల్లితండ్రులనే అంగీకరింప చేయలేకపోతే సమాజాన్ని ఎలా వొప్పించడం?

ఇంతకీ అమ్మాయి ఎవరు?

'ఎవరోనా? నేనే?'

ఉలిక్కిపడి లేచి కూర్చుని శాంత ఆమెను ఆరాధనా పూర్వకంగా చూస్తోంది.

రైలు బయలుదేరబోతున్నట్లు ప్రకటన

.. ఝుంజల ... బెల్లు...

"అమ్మయ్యా బండి కదులుతోంది. ఫర్వాలేదు" కోటేశు అన్నాడు.

ఆమె కోటేశ్ చెయ్యి పట్టుకుని బెర్త్ దిగింది.

"కోటేశ్! మనం ఎక్కడికి పారిపోవద్దు. రైలుదిగు."

ఆమె రెండు రెళ్ళు నాలుగు టిక్కెట్లను తీసి చించిముక్కలు చేసింది.

"హఠాత్తుగా అదేమిటి?"

"అదంతే! ఆమెకథ నా కళ్ళు తెరిపించింది. ఇంటికివెళ్ళి మన పెద్దలతో ప్రేమకోసం పోరాడదాం. ప్రేమ విజయాన్ని సాధిద్దాం! ఆమె అతడి చేయి పట్టుకుని. లాక్కువెళ్ళింది."

రైలు పెద్దగా అరిచింది.

"నాన్నా!"

కండక్టర్‌తో మాట్లాడుతున్న సుందరయ్య ఉలిక్కిపడ్డాడు.

"పెళ్ళి అనే రక్షణకవచం లేకపోతే ప్రేమలు ట్రాజెడీ అవుతాయి నాన్న అన్నీ కాదుకొన్నయినా. నన్ను కోటేశుకిచ్చి పెళ్ళి చేయడం తండ్రిగా నీ బాధ్యత. ప్రేమించిన వాడిని పెళ్ళి చేసుకోటం నా హక్కు. పెద్దలు మర్యాద నిలుపుకోండి."

సుందరయ్య బిత్తరపోయాడు. నోట మాటరాలేదు.

ఈల వేసుకుంటూ హుషారుగా బయలుదేరింది రైలు!

